ఘనంగా సావిత్రీబాయి పూలే వర్ధంతి

కౌటాల, మార్చి 10 : సావిత్రీ బాయి పూలే వర్ధంతిని ఆదివారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని మాలీ సంక్షేమ సంఘ భవనంలో మాలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదె వసంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆదె వసంత్ మాట్లాడుతూ, భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావ్రిత్రీబాయి అని తెలిపారు. ఆమె జయంతిని అధికారికంగా నిర్వహించి ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు నికాడే గంగారాం, ఆదె చందు, వడాయి ప్రసాద్, మోర్లే పాండు రంగ్, నారాయణ, మధూకర్, వెంకటి, శంకర్, భీంరావు, సంగీత్ రావు, వెంకట్, రశిధర్మ, రాజు, నిరీక్షిత్, ఆశీర్వాదం, నితిన్, ప్రవీణ్, మధు తదితరులున్నారు.

పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

వాంకిడి, మార్చి 10 : సావిత్రీబాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, గుర్నులే నారాయణ, మాలీ సంఘం వాంకిడి అధ్యక్షుడు వాడై బాబూరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మాలీ సంఘ భవనం ఆవరణలో సంఘం నాయకులతో కలిసి సావిత్రీబాయి పూలే వర్ధంతి నిర్వహించారు. సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేశారు. మండలంలోని, ఖిర్డీ, ఇందాని, ఆర్లీ, నౌధారి, కోమటిగూడ, గ్రామాల్లో వర్ధంతిని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమాల్లో వాంకిడి మండల వైస్ ఎంపీపీ సెండే రాజ్‌కుమార్, మాలీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి సెండె వాసు, ప్రచార కార్యదర్శి సెండె సుధాకర్, యువజన మండలాధ్యక్షుడు మొహర్లే అశోక్, మాలీ సంఘం డివిజన్ అధ్యక్షుడు గుర్నులే మెంగాజీ, ఉపాధ్యక్షుడు బెండరె దివాకర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆశయాలను కొనసాగించాలి

సిర్పూర్(టీ), మార్చి 10 : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సావిత్రీ బాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ఆమె ఆశయాలను కొనసాగించాలని మాలీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి వడాయి రవి అన్నారు. భూపాలపట్నం గ్రామంలో ఆదివారం సావిత్రీబాయి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రీబాయి పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు భూరం భాస్కర్, జెల్ల సంతోశ్, గుణవంత్‌రావ్, నికోడే బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి, మార్చి 10 : మండల వ్యాప్తంగా సావిత్రీ బాయి పూలే వర్ధంతిని నిర్వహించారు. చింతలమానేపల్లి మండలంలోని డబ్బా, బారెగూడ గ్రామంలో సావిత్రీ బాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాలీ సంఘం మండలాధ్యక్షుడు నికోడే బాపురావు మాట్లాడుతూ, యువతీ యువకులు సావిత్రీ బాయి పూలేను ఆదర్శంగా తీసుకుని పట్టుదలతో చదివి ఉద్యోగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాలీ సంఘం నాయకుడు గుర్లే శ్రీనివాస్, మాలీ కులస్తులు పాల్గొన్నారు.



కాగజ్‌నగర్‌టౌన్ : సావిత్రీబాయి పూలే విగ్రహం వద్ద నివాళులర్పించిన బీఎస్పీ నాయకులు

కాగజ్‌నగర్ టౌన్, మార్చి 10 : మండలంలోని కోసిని గ్రామంలో సావిత్రీబాయి పూలే విగ్రహానికి ఆదివారం పూలమాల వేసి నివాళులర్పించారు. వర్ధంతి సందర్భంగా రాష్ట్ర మాలీ సంఘం అధ్యక్షుడు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు లెండుగురె శ్యామ్‌రావు మాట్లాడుతూ, మహిళల హక్కుల కోసం పోరాటం చేసి సంఘ సంస్కర్త, స్త్రీ విద్యాభివృద్ధికి కృషిచేసిన దేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రి పూలే అని అన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జిల్లా జడ్పీటీసీ ధర్మన్ సిడాం గణపతి, జిల్లా సెక్రటరీ ఆవుల రాజ్‌కుమార్ యాదవ్, మాజీ జడ్పీటీసీ తిరుపతి, నాయకులు గొత్రె గోపాల్, లెండుగురె గోపి, బాబురావు,చోటు, దాసరి నరేందర్, హన్మంతు, బీఎస్పీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ ఆల్ సీనియర్స్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి వర్ధంతి సందర్భంగా కోసినిలో సావిత్రీబాయి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ, నాయకులు కలికోట రమణయ్య, నారాయణ మూర్తి, బీ నర్సయ్య, మాల మహానాడు నాయకులు వెంకటేశ్, తిరుపతి, శ్రీనివాస్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.



వాంకిడి : సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న వాడై బాబూరావు, నాయకులు

సిర్పూర్(టీ): భూపాలపట్నంలో సావిత్రీబాయి వర్ధంతిలో నినాదాలు చేస్తున్న మాలీ సంఘం నాయకులు

చింతలమానేపల్లి : డబ్బా, బారెగూడ గ్రామంలో సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాలీ కులస్తులు

ఇంటి పన్ను సకాలంలో చెల్లించాలి

కెరమెరి, మార్చి 10 : ప్రజలు ఇంటి పన్ను సకాలంలో చెల్లించాలని ఎంపీవో మహ్మద్ అమ్జ ద్ పాషా అన్నారు. ఆదివారం మండలంలోని ఝరి, కెరమెరి, సుర్దాపూర్, రింగనన్‌ఘాట్, కొటారి గ్రామంలో ఇంటి పన్ను వసూలు చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, ఈ నెలలో ప్రతి గ్రామ పంచాయతీలో వంద శాతం పన్నులు వసూలు చేయాలని కార్యదర్శులకు సూచించారు. గ్రామంలోని ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆయన వెంట కార్యదర్శి మహ్మద్ వాజిద్, ఝరి మాజీ సర్పంచ్ కుమ్రం నాణేశ్వర్ ఉన్నారు.

ఇంటి యజమానికి రసీదు అందిస్తున్న ఎంపీవో మహ్మద్ అమ్జద్ పాషా

ప్రశాంతంగా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలు

పరీక్షలను పరిశీలిస్తున్న ఆర్సీవో స్వరూపారాణి

ఆసిఫాబాద్, మార్చి10 : జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించిన సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. 155 మంది విద్యార్థులకు 132 మంది హాజరయ్యారు. 23 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు సీఎస్ శ్రీనాథ్ తెలిపారు. ఈ పరీక్షలను ఆర్సీవో కొప్పుల స్వరూపారాణి పర్యవేక్షించారు. డిపార్ట్‌మెంటల్ అధికారిగా ఉపేందర్ వ్యవహరించారు.

ప్రారంభమైన అఖండ హరినామ సప్తాహం

హరినామ సప్తహం నిర్వహిసున్న ప్రతినిధులు

జైనూర్, మార్చి 10 : మండల కేంద్రంలోని శ్రీవిట్టల్ రుక్మిణీ ఆలయంలో ఆదివారం అఖండ హరినామ సప్తాహం ఘనంగా ప్రారంభమైంది. ఉదయం ఆలయంలో పూజారి పండిత్ మహారాజ్ ఆధ్వర్యంలో అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మహారాష్ట్రలోని పండరీపూర్ నుంచి విచ్చేసిన గోవింద్ మహారాజు ఆధ్వర్యంలో అఖండ హరినామ సప్తహం ప్రారంభమైంది. 16 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అత్యంత నియమనిష్టలతో పూజలు చేశారు. ప్రత్యేక భజనలు, కీర్తనలు చేశారు. ఈ ఉత్సవాలు ఈనెల 17 వరకు కొనసాగుతాయి. ఇక్కడ ఆలయ కమిటీ ప్రతినిధులు ఉన్నారు.

ఆరోగ్య మందిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కాగజ్‌నగర్ టౌన్, మార్చి 10 : గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సబ్ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీశ్‌బాబు అన్నారు. ఆదివారం మండలంలోని బలగల, భట్టుపల్లి, వంజిరి, చారిగాం గ్రామా ల్లో జాతీయ ఆరోగ్యమిషన్ కింద రూ.20 లక్షల నిధుల అంచనాతో నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సబ్ సెంటర్లను జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్‌బాబు మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ఆరోగ్య మందిరాలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీపిరిశెట్టి శంకర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, డాక్టర్ కౌసర్ బాను, హెల్త్ సూపర్ వైజర్ గ్లోరీ, సీహెచ్‌వో ఐజాక్, హెచ్‌ఈవో కోటేశ్వర్‌రావు, పీహెచ్ఎన్ రుతుక్లార, ఎంహెచ్ఎల్పీ డాక్టర్ రవి, కల్యాణి, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది, ఎంపీటీసీ, మాజీ సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

మహిళ లు అన్ని రంగాల్లో రాణించాలి

- భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బాలకిషన్

మహిళా కార్మికులను సన్మానిస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం, సీఐటీయూ నాయకులు

ఆసిఫాబాద్, మార్చి 10 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బాలకిషన్ అన్నారు. జిల్లా కేంద్రంలో నిర్మాణ కార్మిక సంఘ భవనంలో ఆదివారం మహిళా దినోత్సవాలను సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు నేటితరంలో అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతున్నారని, ఇది ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. మహిళ అంటే సృష్టికి మూలమని అటువంటి మహిళలను తక్కువగా చూస్తే సమాజం ఎదగలేదని తెలిపారు. ప్రతి ఒక్కరూ మహిళలకు సరైన గౌరవం ఇవ్వాలని సూచించారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న మహిళా కార్మికులు ఎన్నో రకాల ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండలాధ్యక్షుడు కమలాకర్, జిల్లా కార్యదర్శి అశోక్, నాయకులు కమలాకర్, ఆనందరావు, సదయ్య, రవి, మహేశ్, మురళి, రాజన్న, అశోక్, నరేశ్, సుభాష్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను కలిసేందుకు పడిగాపులు

పాఠశాల ఎదుట పిల్లలను కలిసేందుకు వచ్చి వేచి ఉన్న తల్లిదండ్రులు

చింతలమానేపల్లి , మార్చి 11 : చింతలమానేపల్లి కేజీబీవీలో ప్రతి ఆదివారం తల్లిదండ్రులు పిల్లలను కలిసేందుకు పడిగాపులు ఉండాల్సి వస్తున్నది. సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని చిన్నారుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆదివారం చిన్నారులను కలిసేందుకు తల్లిదండ్రులు రాగా అక్కడ ఉన్న వాచ్ ఉమెన్ అనుమంతించలేదు. మెనూ గురించి విద్యార్థినులను అడిగే ప్రయత్నం చేసిన మీడియా ప్రతినిధులను వారించింది. మధ్యాహ్నం భోజనంలో చికెన్ పెట్టాల్సి ఉండగా మధ్యాహ్నం 12.30 గంటల వరకు చికెన్ రాలేదు. ఇదేమని ఇన్‌చార్జి సీఆర్‌టీ నాగ దేవతను అడుగగా ఈ వారమే ఇలాంటి పరిస్థితి ఎదురైందని చెప్పారు. ఇక టెండర్ తీసుకున్న సప్లయర్‌కు బదులుగా స్థానిక చికెన్ సెంటర్ నుంచి తెప్పిస్తున్నట్లు తెలిపారు. మెనూతోపాటు ఈవిషయం కూడా బయటకు రాకుండా జాగ్రత్తపడి గంట పాటు పిల్లలను బయటకు రానీయలేదు. ఈ విషయమై ఉన్నతాధికారులు తగిన చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-311806-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

చికిత్స పొందుతూ యువకుడి మృతి

జైనూర్ మార్చి 10: మండలంలోని పారగ్రామానికి చెందిన కినక బాపురావు (35) గిరిజనుడు ఆదిలాబాద్ రిమ్స్‌లో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందినట్లు జైనూర్ ఎస్ఐ సందీప్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 2న కినక బాపూరావు పురుగుల మందు తాగగా, చికిత్స నిమిత్తం ఆదిలాబాద్ రిమ్స్ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు. బాపురావు అన్న కినక యాదవ్ రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. బాపురావు మృతదేహం ఆదిలాబాద్ రిమ్స్ దవాఖానలో ఉందని ఎస్ఐ తెలిపారు.

అర్హులందరికీ 'గృహజ్యోతి' అమలు చేయాలి

రెబ్బెన, మార్చి 10: అర్హులందరికీ గృహజ్యోతి పథకం అమలు చేయాలని, రేషన్ కార్డు నిబంధన తొలగించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పరిపాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ 200 యూనిట్లు విద్యుత్ ఫ్రీగా ఇవ్వాలన్నారు. ప్రజాపరిపాలనలో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు సక్రమంగా నమోదు చేయకపోవటంతో చాలామంది లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్ ఇవ్వాలని, రేషన్‌కార్డు నిబంధన తొలగించాలని, లేనిపక్షంలో అందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు.

రెండు కోట్లతో సీసీరోడ్ల నిర్మాణాలు

దహెగాం, మార్చి 10: మండలంలోని గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.2కోట్లతో సీసీరోడ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని ఇట్యాల పంచాయతీ పరిధిలోని గొర్రెగుట్ట గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నుంచి మంజూరైన ఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని దహెగాం, కోత్మీర్, గ్రామాల్లో రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు కోండ్ర తిరుపతిగౌడ్, రాపర్తి ధనుంజయ్, బీజేపీ కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణ, ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్, నాయకులు రమేశ్, మల్లేశ్, సత్యనారాయణ, మల్లేశ్, మహేశ్ పాల్గొన్నారు.

ముగిసిన శివరాత్రి జాతర

పెంచికల్ పేట్, మార్చి10 : మండల కేంద్రంలోని పురాతన భద్రకాళి ఆలయంలో శివరాత్రి సందర్భంగా మూడు రోజులుగా వైభవంగా జాతర కొనసాగింది. ఆదివారం సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆయనకు ఘనంగా స్వాగతం పలికి శాలువా, పూలమాలతో సన్మానించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేకమైన అగ్నిగుండాల ప్రవేశం ఆలయ ప్రధానార్చకులు మూలమఠం శివప్రసాద్ స్వామితో కలిసి ప్రారంభించారు. భక్తులు అగ్నిగుండాలపై నడిచారు. ముందుగా భద్రకాళి అమ్మవారు, వీరభద్ర స్వామి చిత్రపటాలతో ఆలయ ప్రాంగణంలో పూజారుల వీరఖడ్గాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ ఘట్టంతో జాతర ముగిసినట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పెంచికల్ పేట్: భద్రకాళి ఆలయంలో అగ్నిగుండాల ప్రవేశంలో పాల్గొన్న భక్తులు



కౌటాల: తాటిపల్లి కుర్తా వద్దగల హనుమాన్ ఆలయంలో ఐదోరోజు పోటెత్తిన భక్తులు

హన్మాన్ ఆలయానికి పోటెత్తిన భక్తులు

కౌటాల, మార్చి 10 : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం మండలంలోని తాటిపల్లి వార్దా నది ఒడ్డున గల కుర్తా హనుమాన్ ఆలయానికి ఐదోరోజు భక్తులు పోటెత్తారు. ఆలయంలో ప్రత్యేక భజన, ఆరాదన, గోపాల కాల నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మహారాష్ట్ర విఠల్‌వాడకు చెందిన శ్రీ బాల బ్రహ్మచారి పితంబర్ మహారాజ్ పాల్గొన్నారు. ఆయన దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు, అన్నదానాలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఎల్ముల్లె దత్తు ఆధ్వర్యంలో ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పర్యవేక్షణలో నిర్లక్ష్యం వీడాలి

- తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి డివిజనల్ అధ్యక్షుడు గెడాం సుభాశ్, మండలాధ్యక్షుడు భాస్కర్



సమావేశంలో మాట్లాడుతున్న తుడుందెబ్బ నాయకులు

తిర్యాణి, మార్చి 10: అభివృద్ధి పనులను పర్యవేక్షించడంలో అధికారులు నిర్లక్ష్యం వీడాలని తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి డివిజనల్ అధ్యక్షుడు గెడాం సుభాశ్, మండలాధ్యక్షుడు తొడసం భాస్కర్ కోరారు. మండల కేంద్రంలోని కుమ్రంభీం చౌరస్తాలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వాలు మండలాభివృద్ధి కోసం అనేక రూపాల్లో కోట్లాది రూపాయలు మంజూరు చేశాయన్నారు. సీసీ, బీటీ రోడ్లు, ఆయా శాఖలకు చెందిన ప్రభుత్వ భవనాలు, నీటి ట్యాంకులు, చెక్‌డ్యాంలు, చెరువులు, కుంటలు ఇలా అనేక రంగాల్లో పనులు జరిగాయన్నారు. ఈ పనులు పదికాలాల పాటు నిలవాల్సి ఉండగా అనతి కాలంలోనే కనుమరుగు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల వద్ద సంబంధిత అధికారులు, ఇంజినీర్ల పర్యవేక్షణ లేకపోవడంతో గుత్తేదార్లకు మూడు పువ్వులు, ఆరుకాయలు అన్న చందంగా తయారైందన్నారు. పూర్తిగా నాణ్యత లేకుండా నిర్మాణాలు చేపట్టడంతో అవి మూన్నాళ్ల ముచ్చటగా మారుతున్నాయని ఆరోపించారు. మండల కేంద్రం నుంచి సమ్మక్క గద్దెల వరకు కోట్లాది రూపాయలతో నిర్మించిన బీటీరోడ్డు కేవలం ఆరునెలల్లోనే పూర్తిగా చెడిపోయిందన్నారు. తిర్యాణి మండలంలో పలు అభివృద్ధి పనుల కోసం టెండర్లు వేసినట్లైతే గుత్తేదార్లు ఎగబడి దక్కించుకోవడంలో ఆంతర్యమేంటని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పనిప్రదేశాన్ని అధికారులు పరిశీలించి నాణ్యతతో నిర్మాణాలు చేపట్టి మండలాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. లేకపోతే తుడుందెబ్బ ఆధ్వర్యంలో నిలదీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోట్నాక బారిక్‌రావు, అర్కమురళి, ఆత్రం గోపాల్, కోట్నాక కుమార్, కోట్నాక గణపతి పాల్గొన్నారు.

దుర్గాదేవికి ప్రత్యేక పూజలు

రెబ్బెన, మార్చి 10 : రెబ్బెన మండలం ఇందిరానగర్‌లో కొలువైన శ్రీకనకదుర్గాదేవి స్వయంభూ మహంకాళి ఆలయంలో ఆదివారం భక్తులు పూజలు నిర్వహించి ఒడి బియ్యం, నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకుడు దేవర వినోద్ స్వామి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి, అన్నదానం చేశారు.

నేడు ఈస్‌గాం శివమల్లన్న ఆలయ హుండీ లెక్కింపు

కాగజ్‌నగర్ టౌన్ , మార్చి 10 : మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న స్వామి ఆలయ హుండీ లెక్కింపును సోమవారం నిర్వహించనున్నట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి గర్రెపెల్లి వేణుగోపాల్ గుప్తా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ ఆవరణలో మధ్యాహ్నం 12 గంటల నుంచి హుండీ లెక్కింపు ఉంటుందని, నిబంధనల ప్రకారం హుండీలను లెక్కిస్తామని ఆయన పేర్కొన్నారు.

గ్రామాలాభివృద్ధికి కృషి

ఆసిఫాబాద్, మార్చి 10 : గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని ఎంపీపీ అరిగెలి మల్లికార్జున్ యాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని రౌట సంకెపల్లి, పర్సనంబాల, బారేగూడ గ్రామాల్లో సీసీరోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల్లో సీసీరోడ్డు, డ్రైనేజీ పనులు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంధం శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలు

చింతలమానేపల్లి, మార్చి 10 : కాగజ్‌నగర్ మండలంలోని కడంబా–ఆరెగూడ ప్రధాన రహదారిపై అటవీ ప్రాంతంలో ఆదివారం గుర్తుతెలియని వాహనం ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, వీరిద్దరూ కాగజ్‌నగర్ నుంచి ఇంటికి వస్తుండగా, కాగజ్‌నగర్ వైపు వెళ్తున్న ఓ గుర్తుతెలియని కారు ఢీకొట్టడం తో అదుపుతప్పి కింద పడ్డారు. చింతలమానేపల్లి మండలం గంగాపూర్‌కు చెందిన చాపిలె శ్రీనివాస్, రవీంద్రనగర్‌కు చెందిన తపన్ మండల్‌కు తీవ్రగాయాలయ్యాయి. కాగా కాగజ్‌నగర్ వైపు సిబ్బందితో కలిసి వెళ్తున్న టాస్క్ సీఐ రాణాప్రతాప్ క్షతగాత్రులను తన వాహనంలో చికిత్స నిమిత్తం కాగజ్‌నగర్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. ఈ విషయమై ఈస్‌గాం ఎస్ఐ రామన్‌కుమార్‌ను సంప్రదించగా పరారీలో ఉన్న వాహనం కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

రెబ్బెన, మార్చి 10: మండలంలోని కొండపల్లి బస్టాండ్ వద్ద ఆదివారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని నేర్పల్లి గ్రామానికి చెందిన రావూజీ(48) అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రత్యక్ష సాక్షుల వివరాల ప్రకారం.. రావూజీ వ్యవసాయం చేసుకొని జీవనం సాగింస్తుంటాడు. రోజు మాదిరిగానే వ్యవసాయ పనులు ముగించుకొని ఆదివారం సాయంత్రం కొండపల్లి బస్టాండ్‌కు వచ్చాడు. జాతీయ రహదారి పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రెబ్బెన ఎస్ఐ చంద్రశేఖర్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

పెద్దవాగులో పడి యువకుడి గల్లంతు

రెబ్బెన, మార్చి 10: మండలంలోని మదావాయిగూడ సమీపంలోని జగన్నాథ్‌పూర్ ప్రాజెక్టుకు స్నేహితులతో కలిసి సరదాగా ఈతకు వెళ్లి పెద్దవాగులో గల్లంతైన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. రెబ్బెన మండల కేంద్రానికి చెందిన మల్లోరి విఘ్నేష్ అలియాస్ విక్కి(21) నలుగురు స్నేహితులతో కలిసి ఆదివారం సాయంత్రం అటోలో మదావాయిగూడ సమీపంలోని జగన్నాథ్‌పూర్ ప్రాజెక్టుకు వెళ్లారు. స్నేహితులతో కలిసి సరదాగా వాగులోకి దిగి అదుపు తప్పి మునిగిపోయాడు. స్నేహితులు కాపాడే ప్రయత్నం చేసినప్పటికి ఫలితం లేకుండా పోయింది. ప్రాజెక్టు డైవర్షన్ కెనాల్‌లో లోతు ఉండడంతో మునిగి గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న సీఐ చిట్టిబాబు, ఎస్ఐ చంద్రశేఖర్ సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చ